


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 88 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆదివారం 8 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 88 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST SUN 8 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నప్పుడు...
## జగన్ కు ఏంటి బాధ?

- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందన్న శ్రీనివాసవర్మ
- కల్తీ జరిగిందని వైవీ, భూమన, చెవిరెడ్డి ఇప్పుకున్నారని వ్యాఖ్య
- స్వామివారికి హారతి ఇచ్చే నెయ్యిని కల్తీ చేశారని మండిపాటు

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంపై కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ నివేదిక ప్రకారం నిబంధనల ఉల్లంఘన జరిగిందని చెప్పారు. లడ్డూల తయారీకి ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందని అన్నారు. కానీ, ఈ వ్యవహారంలో వైసీపీ నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా

- మిగతా 2లో

## క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం..
# ఇది చారిత్రక ఘట్టం

- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన
- ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజని సీఎం వ్యాఖ్య
- క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా
- హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుందని ప్రకటన
- ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి



"ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని

- మిగతా 2లో



## సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు...
### కదిలిపోయిన పవన్ కల్యాణ్

- బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో
- వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు
- కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు
- ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర

"పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# అంగరంగ వైభవంగా శ్రీశైల బ్రహ్మోత్సవాలు

తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఒకే గిరిశృంగం ద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది. పురాణాల్లో వర్ణితమైన ఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వ నింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరి స్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తుసంపదలు సమర్పించారు. శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన ఘంటామఠం – శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు దుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178–1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ఫిబ్రవరి 8తేదీ నుండి నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 8న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఆంధప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీశైలం క్షేత్ర మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం పట్టువస్త్రాలు అందజేస్తారు. 15వ తేదీన మహా శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు. ప్రభోత్సవం, నంది వాహన సేవ. లింగోద్భవ కాలంలో మహారుద్రాభిషేకం, కళ్యాణోత్సవం నిర్వహించ నున్నారు. ఈ ఉత్సవాల్లో స్వామి వారు వివిధ వాహనాలను అధిరోహించి, తిరు వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అనుగ్రహం కలిగిస్తారు. ప్రత్యేకించి మహాశివరాత్రి నాడు స్వామి వారికి ప్రభోత్సవం, నందివాహన సేవలతో పాటు అనేక విశేష కార్యక్రమాలను నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ కారణంగా స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుంది. జ్యోతిర్ముడి కలిగిన శివ స్వాములకు మాత్రమే నిర్దిష్ట వేళల్లో ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉంటుంది.

# శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు... సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేశ్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు నేడు అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎం చంద్రబాబుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికతో పాటు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వచనం అందించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు,

భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా హాజరుకావాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సీఎం చంద్రబాబును ఆహ్వానించారు.

# వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నప్పుడు... జగన్ కు ఏంటి బాధ?

- మొదటి పేజి తరువాయి

ఉన్నాయని విమర్శించారు. కల్తీ నెయ్యి విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముగ్గురూ కల్తీ జరిగిందని ఒప్పుకున్నారని శ్రీనివాసవర్మ అన్నారు. కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నప్పుడు... జగన్ కు ఏంటి బాధ అని ప్రశ్నించారు. బోలేబాబాకు పాల ఉత్పత్తి, డెయిరీ లేకపోయినా నెయ్యి తయారు చేశారని వివరించారు. టెండర్ల నిబంధనల్లో పెద్ద ఎత్తున మార్పులు చేశారని... అవినీతి కోసం అలా చేశారని అన్నారు. ఆ నెయ్యితోనే స్వామివారికి హారతి ఇస్తామని... అలాంటి నెయ్యిని కల్తీ చేశారని మండిపడ్డారు. అర్హత లేని వారికి నెయ్యి కాంట్రాక్టు ఎలా ఇస్తారని ప్రశ్నించారుశ.

# భారత వ్యాక్సిన్లు రాకపోవడం మా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారింది

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ నుంచి అందుబాటు ధరల్లో లభించే వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోవడం పాకిస్థాన్‌కు ఆర్థికంగా భారంగా మారిందని ఆ దేశ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమల్ వెల్లడించారు. భారత వ్యాక్సిన్లు గత ఏడాది నుంచి రావడం లేదని అన్నారు. వీటి దిగుమతి కోసం వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతోందని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు పెను భారంగా మారిందన్నారు.

ప్రస్తుతం ప్రతి సంవత్సరం 400 మిలియన్ డాలర్లతో వ్యాక్సిన్లను దిగుమతి చేసుకుంటున్నామని, వీటిలో 49 శాతం ఖర్చులను 'గావీ' (గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్ అండ్ ఇమ్యునైజేషన్) ద్వారా పని చేసే అంతర్జాతీయ సంస్థలు, మిగతా 51 శాతం ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. స్థానికంగా వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రారంభించకపోతే 2031 నాటికి దిగుమతి కోసం రూ.10 వేల కోట్ల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికి వ్యాక్సిన్ల సరఫరాకు అంతర్జాతీయ సహకారం ముగిసిపోతుందని అన్నారు. అత్యంత పేద దేశాల్లోని పిల్లలకు వ్యాక్సిన్ అందించడానికి 'గావీ' పనిచేస్తుంది. 'గావీ' సాయంతో పాకిస్థాన్ అత్యంత చౌకగా టీకాలను సేకరించేది. వీటిలో ఎక్కువగా భారత్ నుంచే వస్తాయని, అవి అందుబాటు ధరల్లో ఉంటాయని పాకిస్థాన్ మంత్రి

వెల్లడించారు. కరోనా సమయంలో లక్షలాది కొవిడ్ వ్యాక్సిన్లను భారత్ నుంచి సేకరించడానికి 'గావీ' సహాయం చేసిందని అన్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం ప్రస్తుతం పౌరులకు 13 రకాల వ్యాక్సిన్లను ఉచితంగా అందిస్తోంది. అయితే ఏ వ్యాక్సిన్‌ను కూడా స్థానికంగా ఉత్పత్తి చేయడం లేదు. 24 కోట్ల జనాభాతో ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన ఐదో దేశంగా పాకిస్థాన్ ఉంది. ప్రతి సంవత్సరం 62 లక్షల జననాలు నమోదవుతుండటంతో వ్యాక్సిన్లకు డిమాండ్ పెరిగింది.

# సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు... కదిలిపోయిన పవన్ కల్యాణ్

చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి. ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 'పల్లెపండగ 1.0, 2.0', సాస్కీ నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జలవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేయడం గమనార్హం.

# పండ్లు కాసే సమయంలో రాష్ట్రాన్ని కసాయికి అప్పగించొద్దు

బడ్జెట్ లో ఏపీకి పెద్ద పీట వేశారని... రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ. 10,134 కోట్లు, అమరావతి కోసం రూ. 1,120 కోట్లు కేంద్ర బడ్జెట్ లో కేటాయించారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. కేంద్రం సాయంతో ఏపీలోని కూటమి ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను సాధించిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని తెలిపారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని... పండ్లు కాసే సమయంలో రాష్ట్రాన్ని కసాయికి అప్పగించవద్దని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఎన్నో విజయాలను సాధిస్తోందని రామ్మోహన్ నాయుడు కొనియాడారు. వికసిత్ భారత్ దిశగా దేశం దూసుకుపోతోందని అన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి, దేశ శ్రేయస్సే లక్ష్యంగా మోదీ ముందుకు సాగుతున్నారని చెప్పారు. దేశ ప్రజల భవిష్యత్తును నిర్దేశించే విధంగా, యువత ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేలా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. రాబోయే 20 ఏళ్ల పాటు 7 శాతం వృద్ధి రేటు కొనసాగేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను రూపొందించారని కితాబునిచ్చారు.

# క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం.. ఇది చారిత్రక ఘట్టం

- మొదటి పేజి తరువాయి

వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం"

అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు.

అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని

చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

## చంద్రబాబు, జగన్ ఇద్దరూ
# రాయలసీమ ద్రోహులే

- మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టు విషయంలో ఇరువురు నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు. వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్ల పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో నిద్రపోయిన వైసీపీ, ఇప్పుడు ఓటమి తర్వాత ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు" అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్జీటీ వద్ద బలమైన వాదనలు వినిపించకుండా, కేంద్రం నుంచి అనుమతులు తీసుకురాకుండా ఇప్పుడు ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు. "ఐదేళ్లు ప్రధాని మోదీకి దత్తపుత్రుడిగా ఉన్న జగన్‌కు అప్పుడు సీమకు నీళ్లివ్వాలని గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను 6 నెలల్లో పూర్తి చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, సీమ ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆమె విమర్శించారు.

మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంగమేశ్వరం వద్ద కాకుండా ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పడాన్ని కూడా షర్మిల తప్పుబట్టారు. "ఎవరిని మోసం చేయడానికి ఇద్దరూ కలిసి ఈ నాటకాలు ఆడుతున్నారు? మోదీ దగ్గర సాగిలపడి సీమకు అన్యాయం చేస్తారా?" అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. ఇద్దరు నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని, సీమ ప్రయోజనాలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్‌లో చైనా పెట్టుబడులు..

బిలియనీర్ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని ఏరోస్పేస్ సంస్థ 'స్పేస్‌ఎక్స్' వ్యవహారంపై సమీక్ష జరపాలని ఇద్దరు అమెరికన్ డెమొక్రటిక్ సెనేటర్లు డిమాండ్ చేశారు. ఈ సంస్థలో చైనాకు చెందిన పెట్టుబడిదారులు రహస్యంగా వాటాలు కొనుగోలు చేశారని, ఇది అమెరికా జాతీయ భద్రతకు పెను ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రక్షణ శాఖ (ఋణ) కార్యదర్శి పీట్ హెగ్సెత్‌కు వారు లేఖ రాశారు. మసాచుసెట్స్ సెనేటర్ ఎలిజబెత్ వారెన్, న్యూజెర్సీ సెనేటర్ ఆండీ కిమ్.. రక్షణ శాఖకు రాసిన లేఖలో ఈ ఆందోళనలను ప్రస్తావించారు. స్పేస్‌ఎక్స్ రక్షణ శాఖకు ఒక ప్రధాన కాంట్రాక్టర్‌గా ఉందని గుర్తుచేశారు. ఇటీవల బయటపడిన కోర్టు రికార్డులు, మార్చిలో వచ్చిన ఒక ప్రోపబ్లికా పరిశోధనాత్మక కథనాన్ని వారు తమ లేఖలో ఉటంకించారు. ఆఫ్‌షోర్ ఖాతాల ద్వారా స్పేస్‌ఎక్స్‌లో చైనా పెట్టుబడిదారులకు వాటాలు కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారని ఈ నివేదికలు ఆరోపిస్తున్నాయి. "వ్యూహాత్మక రంగాల్లో ప్రత్యర్థి దేశాల నుంచి వచ్చే విదేశీ పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ విధానాలకు ఇది విరుద్ధం. కీలకమైన సైనిక, నిఘా, పౌర మౌలిక సదుపాయాలను ఇది ప్రమాదంలో పడేస్తుంది" అని సెనేటర్లు పేర్కొన్నారు. రక్షణ శాఖతో స్పేస్‌ఎక్స్‌కు 5.9 బిలియన్ డాలర్ల లాంచ్ సర్వీస్ కాంట్రాక్టుతో సహా బిలియన్ల డాలర్ల విలువైన ఒప్పందాలున్నాయి.

"మన జాతీయ భద్రతా వ్యవస్థకు మూలస్తంభంగా ఉన్న స్పేస్‌ఎక్స్ లాంటి సంస్థపై చైనా వంటి ప్రత్యర్థి దేశం పెత్తనం చెలాయించగలిగే అవకాశం ఉండడం ప్రమాదకరం" అని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కంపెనీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని చైనా పెట్టుబడిదారులు తెలుసుకుని, అమెరికా జాతీయ భద్రతను దెబ్బతీసే ప్రమాదం ఉందని సెనేటర్లు హెచ్చరించారు. స్పేస్‌ఎక్స్‌లో చైనా ప్రభావంపై తాము లేవనెత్తిన ప్రశ్నలకు, ఈ భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరించడానికి డీఓడీ ఎలాంటి చర్యలు తీసుకోబోతోందో ఫిబ్రవరి 18లోగా తెలియజేయాలని వారు తమ లేఖలో కోరారు.

# 'అరెస్ట్' ఎప్పుడు చేయాలంటే.. పోలీసులకు సుప్రీం కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు సతేందర్ కుమార్ అంటిల్ వర్సెస్ సీబీఐ కేసులో జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్ కే సింగ్ ల ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. వ్యక్తిగత స్వేచ్ఛతో కూడుకున్న విషయం కాబట్టి అరెస్టుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులకు సూచించింది.

## సుప్రీం బెంచ్ సూచనలు ఇవే..

క్రిమినల్ కేసుల్లో ఫిర్యాదు అందిన తర్వాత రెండు దశల పద్ధతిని పాటించాలని దర్యాప్తు అధికారికి కోర్టు సూచించింది. సదరు కేసు విచారణలో అరెస్టు తప్పనిసరా? కాదా?.. బీఎన్ఎస్ సెక్షన్ 33, సెక్షన్ 35 ప్రకారం అరెస్టు చెయ్యవచ్చా? లేదా? అనేది వ్యక్తిగతంగా నిర్ణయించుకోవాలని పేర్కొంది. ఈ ప్రక్రియలో ఆర్టికల్ 21 (వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కు) ప్రకారం పౌరులకు కల్పించిన హక్కుల ఉల్లంఘన జరగకుండా జాగ్రత్తపడాలని హెచ్చరించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులు అందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని; నిందితుడు, సహ నిందితుడనే భేదాలు ఏవీ మినహాయింపు కాదని స్పష్టం చేసింది. అదే సమయంలో అరెస్టుకు సంబంధించి పోలీసులకు చట్టం కల్పించిన మినహాయింపులనూ సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బీఎన్ఎస్ సెక్షన్ 35(1)(బి) ప్రకారం.. ఎలాంటి వారెంట్ లేకున్నా పోలీసులు అరెస్టు చేయవచ్చునే నిబంధనను ప్రస్తావిస్తూ.. ఈ రూల్ ప్రకారం వారెంట్ లేకుండా ఎవరినైనా అరెస్టు చేయొచ్చని భావించరాదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది.

# ఏఈ నెల 9న పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ రద్దు

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 7:** ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను ఈ నెల 9వ తేదీన రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఫిబ్రవరి 9, సోమవారం జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడవని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా వాసులు గమనించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# పర్యావరణకు పరిష్కారం





- ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణం
- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 7:** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలలో భాగంగా స్థానిక డంప్ యార్డ్ నందు నిర్మిస్తున్న ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సందర్శించారు.


నల్ల వంతెన దిగువున డంపింగ్ యార్డ్ నందు చెత్తా చెదారాల ప్రాసెసింగ్ కొరకు చేపట్టిన ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణం సంతృప్తికరమైన వేగంతో ముందుకు సాగుతుందని ఆయన వెల్లడించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలలో భాగంగా స్థానిక డంప్ యార్డ్ నందు నిర్మిస్తున్న ప్లాస్మా టెక్నాలజీ ప్లాంట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత చెత్త నిర్వహణలో ఆధునిక, పర్యావరణహిత పరిష్కారం అందుబాటులోకి వస్తుందన్నారు తదుపరి పట్టణ శుభ్రత, కాలుష్య నియంత్రణ అవకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్లాస్మా టెక్నాలజీ ఆధారిత సాలిడ్ వేస్ట్ డిస్పోజల్ ప్లాంట్ రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మితమవు తుందని రోజు వారిగా పది టన్నుల చెత్తను డిస్పోజల్ చేస్తుందని తెలిపారు. స్థానిక పట్టణ పరిసర ప్రాంతాల లోని గ్రామ పంచాయతీల చెత్తా చెదారాలను స్థానికంగా సాలిడ్ వేస్ట్ మేనే జ్మెంట్ ప్లాంటుకు తరలిం చేందుకు వీలుగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ప్లాస్మా టెక్నాలజీ ఆధారిత చెత్త డిస్పోజల్ ప్లాంట్ నిర్మాణం ద్వారా పట్టణ సాలిడ్ వెస్ట్‌ను పర్యావరణ హితంగా శుద్ధి చేసి, హానికర వ్యర్థాలను తగ్గించ డంలో కీలకంగా మారనుంద న్నారు. ప్లాస్మా టెక్నాలజీ ప్రక్రియ ద్వారా చెత్తను అధిక ఉష్ణోగ్రతల ప్లాస్మా ఆర్క్ ద్వారా విచ్ఛిన్నంచేయడం జరు గుతుందన్నారు. ఈ విధానం ద్వారా వచ్చిన చెత్తను వచ్చినట్లుగా సాలిడ్ వేస్ట్ గా మార్చడంతో డంపింగ్ యార్డ్ స్థల అవసరాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. ప్లాస్మా టెక్నాలజీ సాలిడ్ వేస్ట్ ప్లాంట్ సాలిడ్ వ్యర్థాలను అధిక ఉష్ణోగ్రత వద్ద విచ్ఛిన్నంచేసే అధునాతన వ్యవస్థ అన్నారు. మున్సిపల్ సాలిడ్ వేస్ట్, పరిశ్రమ వ్యర్థాలను ప్రాసెస్ చేయనున్నదన్నా రు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కొత్త మాధవి మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి కళ్యాణం






**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 7:** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఈనెల 7 ,8 ,9 తేదీలలో జరగబోవు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి కళ్యాణం, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల నుండి తీసుకొచ్చిన ఉత్సవ విగ్రహాలకు అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరపగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నెహ్రూ లక్ష్మీదేవి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణానికి ముఖ్యఅతిథిలుగా టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈరోజు శివ కేశవుల క్షేత్రాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు చేతుల మీదుగా ఈ దేవస్థానము టీటీడీ ఎండోర్స్ లో చేర్చుకోవడంతో ఎంతో ఆనందంగా ఉందని ఈ ప్రాంతంలో మొట్టమొదటిసారిగా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారిని ఈ శివకేశవల క్షేత్రం వద్దకు తీసుకువచ్చి కళ్యాణ నిర్వహించుకోవడం నాకు కలిగిన గొప్ప అవకాశం అని దీనికి సహకరించిన టిటిడి చైర్మన్ కు పాలక వర్గ సభ్యులకు ముఖ్యంగా ప్రభుత్వం దీనిపై జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని నా జీవితాశయం ఇక్కడ కోటి లింగేశ్వరుని ప్రతిష్ట చేయడం అని దీనికి మీ అందరి సహాయ సహకారాలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అనేక మంది ప్రముఖులు పదివేల మంది భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. వచ్చిన వారందరికీ ఆ వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డు అందజేశారు.




# అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవ సంబరం



**వాహన సేవకు పోటెత్తిన భక్తజనం**

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 07;** చింతలూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో పవిత్రోత్సవం, మహా సంప్రోక్షణ, సుప్రభాతం ధ్వజారోహణ, పంచామృత అభిషేకం, సుదర్శన యాగం, తోమాల సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో స్వామివారి పూజల్లో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వాహన సేవలో భాగంగా సాయంత్రం శ్రీనివాసుడు శ్రీదేవి, భూదేవి సమేతుడై శేష వాహనంపై ఊరేగారు. స్వామి వారి శేష వాహన సేవకు భక్తజనం పోటెత్తారు. శేష వాహనంపై స్వామివారి చింతలూరు పురవీధులతో పాటు, కొత్తూరు సెంటర్, పెదపళ్ళ సెంటర్ మీదుగా ఆలయం వరకు ఊరేగి భక్తులకు నయనానందం కలగజేశారు. చింతలూరు పురవీధులన్నీ గోవిందనామస్మరణతో మారుమ్రోగాయి.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 7 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 50 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,80,720/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,13,968/-, కేశ ఖండన ద్వారా రూ.6,600 /-, తులాభారం ద్వారా రూ. 350/-, లడ్డు ప్రసాదం ద్వారా రూ.24,705 /-, మొత్తం రూ. 4,26,343/- ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు 15 వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ మొయిళ్ళ సంధ్య, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# శాస్త్రీయ సాగుతోనే 'దాళ్వా'లో సిరులు




**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 7:** ప్రస్తుత దాళ్వా సీజన్‌లో వరి, మొక్కజొన్న, మినుము తదితర పంటలలో రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తితో పాటు స్థిరమైన దిగుబడులు సాధించవచ్చని పెద్దాపురం వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎం. రామభద్రరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక పరిశోధన కేంద్రంలో నిర్వహించిన 'శిక్షణ–సందర్శన' కార్యక్రమంలో ఆయన అధ్యక్షత వహించి, రాబోయే నెల రోజుల్లో చేపట్టవలసిన సాగు పనులపై అధికారులకు, రైతులకు దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వరి పంట ప్రస్తుతం పిలక దశలో ఉందని, అక్కడక్కడా కాండం తొలిచే పురుగు ఆశిస్తోందని, అలాగే వరిలో దోమ పోటు, ఎండాకు తెగులు పట్ల అప్రమత్తంగా ఉండి, సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు మాట్లాడుతూ మొక్కజొన్నలో కాండం తొలిచే పురుగు నివారణకు ట్రైకోకార్డులను వినియోగించుకోవాలని సూచించారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రబీ పంటల్లో సమతుల్య ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. అనంతరం శాస్త్రవేత్తల బృందం క్షేత్ర సందర్శన చేసి మొక్కజొన్న, అపరాలు, చిరుధాన్యాల పంటల పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు కాకాడ బాబురావు, ఏసుబాబు, మనోహర్, నరసింహులు, శాస్త్రవేత్తలు డాక్టర్ నందకిషోర్, డాక్టర్ సుధీర్, డాక్టర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వనదుర్గ ఆలయం వద్ద బోనాలు సమర్పణ



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి ,7:** గండేపల్లి మండలం సుబ్బయ్యమ్మపేటలో కుంచే శ్రీను పామాయిల్ తోటలో వెలిసిన వనదుర్గ ఆలయం వద్ద భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తొలుత మహిళలు యువతులు బోనాలు పట్టుకుని గ్రామంలో సన్నాయి తీన్మార్ డప్పుల మధ్య బాణా సంచా కాల్పులతో భక్తుల అమ్మవారి నామస్మరణలతో ఊరేగింపు నిర్వహించిన అనంతరం ఆలయం వద్దకు వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. దీంతో సుబ్బయ్యమ్మపేట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం ఆలయం వద్ద భారీఅన్న సమారాధన నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచే త్రినాధ్, కుంచే వాసు, గొల్లవిల్లి అప్పలరాజు, గొల్లవిల్లి సత్తిబాబు, గొల్లవిల్లి రామకృష్ణ అధికసంఖ్యలో మహిళలు, యువతి, యువకులు భక్తులు పాల్గొన్నారు.

# టిడిపిలోకి ఆలమూరు గ్రామ వైసిపి అధ్యక్షుడు రావాడ సత్తిబాబు



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 07;** సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి పాలనపై ప్రజల్లో ఆదరాభిమానాలు పెరుగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలో శనివారం ఆలమూరు గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారవేత్త రావాడ సత్యనారాయణ (సత్తిబాబు) తో సహా పలువురు నేతలు ఎమ్మెల్యే బండారు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే బండారు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి ఎమ్మెల్యే సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి అందరూ కలిసి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ఏఎంసీ చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి దుర్గారావు, నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, మాజీ ఏఎంసి చైర్మన్ ఈదల నల్లబాబు, నేతలు ఈదల రాంబాబు, రామానుజుల శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, డ్రగ్స్‌పై విద్యార్థులకు విస్తృత అవగాహన సదస్సు

**కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా**






**రావులపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి7:** రావులపాలెం టీఎస్ఎస్‌బీ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన రోడ్డు భద్రత, డ్రగ్స్ మత్తు దుష్ప్రభావాలపై విద్యార్థులకు విస్తృత అవగాహన సదస్సు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం ఆర్‌టీఓ వి. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతం ఆలపించి జాతీయ భావనను చాటారు. అనంతరం జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ యువత చదువు పూర్తయ్యే దశ నుంచే సరైన మార్గాన్ని ఎంచుకోవాలని, మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. రోడ్డు మీద ప్రయాణిస్తున్నప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ వంటి భద్రతా చర్యలు పాటించడం ద్వారా వ్యక్తి మాత్రమే కాదు, అతని కుటుంబం కూడా సురక్షితంగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా అవగాహన కలిగించే పాటను ఆడియో ద్వారా విద్యార్థులకు వినిపించి సందేశాన్ని మరింత ప్రభావవంతంగా చేరవేశారు.

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపికైన రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి కోరుకొండ వినయ్‌ను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అభినందించారు.

ఈ అవగాహన సదస్సులో రావులపాలెం పట్టణ సీఐ ఎం. శేఖర్ బాబు, రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్సై రమణారెడ్డి, పోలీస్ అధికారులు, మహిళా పోలీస్ సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజ భాగస్వామ్యం అవసరం

- మండల అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్






**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 7 :** మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యాంజలి 2.0 పోర్టల్పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల మౌళిక వసతుల అభివృద్ధికి సమాజ భాగస్వామ్యం అత్యంత అవసరం అని తెలిపారు.

పాఠశాలలసర్వతోముఖాభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా విద్యాంజలి 2.0 పోర్టల్‌లో నమోదు చేసుకుని, తమ పాఠశాలలకు అవసరమైన మౌళిక వసతులను ్ష్ఠ్రవతీవఱఅ నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశం మండల విద్యాశాఖాధికారులు 1 & 2 పి.వి. ప్రసాదరావు, సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. కోర్స్ డైరెక్టర్‌గా ఎం ఈవో -2 ఎ. సత్యనారాయణ, రిసోర్స్ పర్సన్స్‌గా టి. అగస్టీన్, పి. శ్రీనివాస్ వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూరిబాబు, వీర ప్రకాశ్, సోమశేఖరం, ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్, ఎం.ఐ.ఎస్ రాంబాబుతో పాటు సి.ఆర్.ఎం.టీలు రాజేంద్ర, జాన్, ఆత్మారావు, సుధాకర్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలి గ్రామంలో టిడిపి గ్రామ సభ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం





మండల అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణరాజు

**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి7:** ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో శనివారం టిడిపి గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణ రాజు (బాబు) ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామాభివృద్ధే టిడిపి లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామం లో, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గ్రామాల్లో రహదారులు, వంతెనలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సహకారం ఉంటేనే గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయగలమని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ర్యాలి గ్రామంలో ప్రధాన సమస్యలుగా ఉన్న ప్రధాన వంతెన మరమ్మత్తులు, రోడ్ల దుస్థితి, అలాగే రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానాన్ని గ్రావిల్ తో పిల్ చేసి గ్రామ ప్రజలకు వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై తగిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని కూసంపూడి రామకృష్ణ రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు పెండెం వెంకన్న, నాయకులు పేర్చర్ల పుల్లం రాజు వర్మ, మద్దూరి సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు తోట రజని, ప్రధాన కార్యదర్శి గుడేళ్ల నాగేంద్ర గౌడ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు పాలింగి రవిచంద్ర, ర్యాలి యూనిట్ ఇంచార్జి కందుల రాంబాబు, బూత్ ఇన్చార్జిలు మెర్ల లక్ష్మీపతితో పాటు పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఆదిత్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 7:** ఆదిత్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, అంజు ఐ కేర్ హాస్పిటల్స్ కాకినాడ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిత్య యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ఆదిరెడ్డి రమేష్ ప్రారంభించగా, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. డి. కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, విద్యా రంగంలో పనిచేసే వారు కంటి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. శిబిరంలో అంజు ఐ కేర్ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ కంటి వైద్యురాలు డా. సంహిత, ఆధ్వర్యంలో వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించింది. ఆధునిక పరికరాలతో దృష్టి పరీక్షలు, ప్రాథమిక కంటి సమస్యల స్క్రీనింగ్ చేపట్టారు. ఈ శిబిరంలో ఆదిత్య యూనివర్సిటీకి చెందిన సుమారు 200 మంది బోధనా సిబ్బంది హాజరై తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు తగిన సూచనలు, తదుపరి చికిత్స వివరాలు తెలియజేశారు. ఈ కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగియగా, అధ్యాపకులు నిర్వాహకులను అభినందించారు. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆఫీసర్ డా. ఐ.వి.వీరాంజనేయులు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయంలో విజయవంతముగా

# ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 7 :** గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య విశ్వవిద్యాలయంలో నేషనల్ సెంటర్ ఫర్ అడిటివ్ మాన్యుఫాక్చరింగ్ (చీజూవీ) మరియు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఖీఢూ) శనివారం ఘనంగా ముగిసింది.

ఫిబ్రవరి 2, 2026 నుండి ఫిబ్రవరి 7, 2026 వరకు ఆరు రోజుల పాటు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం "స్థిరమైన ప్రపంచం కోసం అడిటివ్ మాన్యుఫాక్చరింగ్: ఇంజినీరింగ్ విభాగాల అంతటా వినూత్న ఆవిష్కరణలు" అనే అంశంపై ప్రసంగించారని ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఐఐటీ తిరుపతి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా. మమిల్ల రవి శంకర్, డా. జితేందర్ కుమార్ చౌరాసియా, హెడ్ న్యూ టెక్నాలజీ డెవలప్‌మెంట్, లైజన్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై,

డా. మంజయ్య ఎం, అసిస్టెంట్ ప్రొఫెసర్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, ఎన్ఐటీ వరంగల్, ఆదిత్య యూనివర్సిటీకి చెందిన శ్రీ పి. జైకిషన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ , డా. వై. రవి కుమార్, ప్రొఫెసర్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, ఎన్ఐటీ వరంగల్ .

శ్రీ శ్రీహర్ష కటూరి, కటూరి ఆర్ట్ గ్యాలరీ, తెనాలి , డా. సందీప్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆదిత్య యూనివర్సిటీ, సూరంపాలెం, డా. బొండా అచ్చుత గణేష్ యువ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ (సీనియర్ గ్రేడ్-2), స్కూల్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్, విటి చెన్నై, డా. సుయోగ్ ఝువర్, అసోసియేట్ ప్రొఫెసర్, విటిఏపీ, శ్రీ వెంకట అచ్చుత రావు కె, మేనేజింగ్ డైరెక్టర్, బయోమెక్సియా హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, ఏఎంఎటిజెడ్ విశాఖపట్నం , శ్రీ యోగేంద్ర శ్రీవాస్తవ, సీనియర్ మేనేజర్, వీఎస్‌డీ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్, డా. శ్రీకాంత్ బోంథ, ప్రొఫెసర్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, ఎన్ఐటీ కర్ణాటక., డా. పంకజ్ కుమార్, ప్రొఫెసర్ మరియు హెడ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, ఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్. డా. రవి చందన్ జి, ఎగ్జిక్యూటివ్ ఆర్ & డీ, అమేస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు, , డా. రవి కుమార్ మండవ, అసిస్టెంట్ ప్రొఫెసర్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, ఐఐఐటీ కర్నూల్ నుంచి పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమం అధ్యాపకులు, పరిశోధకులకు అడిటివ్ మాన్యుఫాక్చరింగ్‌లో తాజా సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలపై సమగ్ర అవగాహన కల్పించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్లు డా. ఎస్. రమాశ్రీ, డా. ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డీన్లు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎస్. డి. వి. వి. ఎస్. భీమేశ్వర రెడ్డి, కోఆర్డినేటర్స్ డా. ఉజ్వల్ కిరణ్ రొక్కల, డాక్టర్ బి .ఎం.రాహులా భారతి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కోడిపందాలపై పోలీసుల దాడి




**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 7:** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామం పామాయిల్ తోటలో కోడి పందాలు నిర్వహిస్తున్న వారిపై గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, మరియు సిబ్బంది శుక్రవారం రాత్రి మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో నలుగురు జూదరులు అరెస్ట్, నాలుగు కోళ్లు, 10,850 రూపాయలు నగదు,, 12 కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివ నాగబాబు తెలిపారు.

జూదరులు పై కేసు నమోదు చేసిన పోలీసులు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రూ. 1 కోట్లతో నిర్మించిన సీసీ రహదారి ప్రారంభం




**రూ. 7 లక్షల రోడ్డు పనులకు శంకుస్థాపన**

**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 7:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో కాజులూరు మండలంలో సుమారు రూ. 1 కోట్ల వ్యయంతో ఉప్పుమిల్లిదుగ్గుదూరు గ్రామాల మధ్య నిర్మించిన సీసీ రహదారి ప్రారంభం జరిగింది. కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, లైఫియస్ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మెడిశెట్టి రామకృష్ణ ఈ రహదారిని సంయుక్తంగా ప్రారంభించారు. ఒక కిలోమీటరు మేర కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) నిధులతో నిర్మించిన ఈ రహదారిని అరబిందో ఫార్మా లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆదేశాల మేరకు చేపట్టారు. ఈ రహదారి ద్వారా పరిసర ప్రాంతాల్లోని దాదాపు 10 గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, సుమారు 50 వేల మందికి పైగా ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూరనుంది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మౌలికసదుపాయాలు అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు అరబిందో ఫార్మా ఫౌండేషన్ వంటి కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమన్నారు.

మెడిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమాజానికి ఉపయోగకరంగా ఉండటం సంతోషకరమని తెలిపారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు మరింతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి నిర్మాణంతో తమ రవాణా సమస్యలు పరిష్కారమయ్యాయని గ్రామస్తులు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు, అరబిందో ఫార్మా ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాజులూరు మండలంలో ఉప్పుమిల్లి కుయ్యేరు గ్రామాల మధ్య ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 7 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు వాసంశెట్టి సత్యం అధికారులు, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, ఉప్పిమిల్లి ఎంపీటీసీ యాళ్ల కృష్ణమూర్తి, బీజేపీ ఇంచార్జ్ దూడల శంకర్ నారాయణ, కంచుమర్తి బాబురావు, దుగ్గుదూరు సొసైటీ అధ్యక్షులు యాళ్ల తాని బాబు, మేడి శెట్టి పెద్ద, రెడ్డి శేషారావు, సర్పంచ్ పోతుల గనిరాజు, పోతురాజు భీమారావు, పేపకాయల బాబ్జి, కోట తాతబ్బాయి, పితాని సతీష్ కుమార్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పిండ లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం: ఉల్లంఘిస్తే కఠిన చర్యలు




ఆర్డీవో ఎస్. మల్లి బాబు

**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 7:**గర్భస్థ పిండలింగ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని,అటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మల్లి బాబు స్పష్టం చేశారు.శనివారం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ,డివిజన్ స్థాయి పీసీపీఎన్డీటీ సమన్వయ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ,పోలీస్, లీగల్, సమాచార శాఖలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణ కోసం నిర్వహించే అల్ట్రాసౌండ్ పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం చేయకుండా స్కానింగ్ కేంద్రాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణకు అల్ట్రాసౌండ్ పరీక్షలు వినియోగించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే స్కాన్ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 117 స్కానింగ్ కేంద్రాలపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. డిసెంబరు, జనవరి నెలల్లో ఒక డెకాయ్ ఆపరేషన్‌తో పాటు 28 స్కానింగ్ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీల ఇళ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. అలాగే పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డా. కె.వి. సుబ్బరాజు మాట్లాడుతూ ఈ చట్టాన్ని తొలిసారి ఉల్లంఘిస్తే మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా, రెండోసారి ఉల్లంఘిస్తే ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.50,000 జరిమానా విధిస్తారని తెలిపారు. అదనంగా వైద్యుల పేర్లను వైద్య మండలి రిజిస్టర్ నుంచి తొలగించే చర్యలు కూడా తీసుకుంటామని చెప్పారు.అక్రమంగా పిండలింగ పరీక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలు లేదా అర్హత లేని వైద్యులపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3365 లేదా వాట్సాప్ నంబర్ 9494113365కు తెలియజేయాలని కోరారు.ఈ సమావేశంలో జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.నవీన్ చక్రవర్తి, వన్ టౌన్ ఏఎస్ఐ వై.బాల రామకృష్ణ, సమాచార పౌర సంబంధాల శాఖ ఏఈఐఈ సీ. బాబురావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కె. సింహాద్రి, వి. వరలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్లు డి. కృష్ణశేఖర్, కె. విజయలక్ష్మి, జి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తుల కుటుంబాన్ని పరామర్శించిన:సత్యం వాసంశెట్టి



**రామచంద్రపురం రూరల్, పెన్ పవర్,ఫిబ్రవరి 7:**శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తుల సోదరుడు తోట సత్యనారాయణ మృతి పట్ల సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శనివారం రామచంద్రపురం రూరల్ వెంకటాయపాలెం గ్రామంలో త్రిమూర్తుల కుటుంబాన్ని కలిసి పరామర్శించి సంతాపం తెలిపారు. సత్యనారాయణ మృతి తీరనిదని పేర్కొంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు,నారపరెడ్డి బలరాం, కవల నానాజీ, సలాది నాయుడు మాస్టారు, ముప్పనపల్లి గణేష్,బాలాంతరం బుజ్జి, ఉడుముడి బుజ్జి,గుబ్బల వెంకటరమణ, ఏలూరు ఏసుదాసు,రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి సమావేశం

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి సమన్వయంతో పనిచేయాలి





**రావులపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 7 :**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయాన్ని సాధించేందుకు పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ఆయన ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం రావులపాలెంలో తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి అచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా, మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గడిచిన 18 నెలల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కూటమిలో భాగంగా ఉన్న ఇతర పార్టీల నాయకులతో సమన్వయం పెంచుకుని పనిచేస్తేనే రానున్న ఎన్నికల్లో విజయాన్ని సాధించగలమన్నారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి కూటమి జెండాలను గ్రామాల్లో ఎగరవేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధికార ప్రతినిధి మాసా బత్తుల ఆనందరావు, క్లస్టర్ ఇంచార్జి గుత్తుల రాంబాబు, జక్కంపూడి బాలాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అనేక ఉద్యమాలు రావులపాలెం పార్టీ కార్యాలయం నుంచే ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. నారా చంద్రబాబు నాయుడిని అక్రమంగా జైలులో పెట్టిన సమయంలో 53 రోజులపాటు నిరాహార దీక్షలు చేపట్టామని, ఎమ్మెల్యే ఇచ్చిన ప్రతి పిలుపును కార్యకర్తలు విజయవంతం చేశారని అన్నారు.

అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఇకపై ప్రతి నెల ఒకటో తేదీన గ్రామ స్థాయి సమావేశాలు నిర్వహించి గ్రామ సమస్యలపై చర్చించుకుంటామని తెలిపారు. సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చిలువూరి సతీష్ రాజు, కాసు రెడ్డి, గుత్తుల కేశవరావు, రహమతుల్లా, వడ్లమూడి రామారావు, సిద్ధిరెడ్డి శ్రీను, పసుపులేటి రాధాకృష్ణ, చిన్నం శ్రీనివాసరెడ్డి, కోట వెంకటేశ్వరరావు, దేవగుప్తాపు దుర్గారావు, జక్కంపూడి నాని, జక్కంపూడి నాగేశ్వరరావు, నందం సత్యనారాయణ, కోట సోమేష్, దాట్ల రాకేష్ వర్మ, సిద్ధంశెట్టి సురేష్, కోట లక్ష్మణ్, దోనెపూడి దుర్గ, కోట రమణి దుర్గ, భారతి, సూర్య, ఆశ, పులగం శేఖర్ రెడ్డి, బాలరాజు తదితర ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్ర సమాచార సర్వేకు ప్రజలు సహకరించాలి



కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 7:**నగరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సమాచార సర్వేకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్య నారాయణ పిలుపునిచ్చారు.శనివారం ఉదయం నగరంలోని 44వ డివిజన్‌లో కొనసాగుతున్న సర్వేను కమిషనర్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు.సర్వే ప్రక్రియను గమనించి,మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,నిర్ణీత గడువులో సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక, సామాజిక,విద్య, ఉపాధి వివరాలు సేకరించడమే సర్వే లక్ష్యమని తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి మరింత సమర్థంగా అందుతాయని పేర్కొన్నారు. ఇంటింటికి వచ్చే వార్డు కార్యదర్శులు, సచివాలయ, కార్పొరేషన్ సిబ్బందికి ప్రజలు సరైన సమాచారం అందిస్తూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ నాయకులు అంకంరెడ్డి రామునాయుడు, కలిదిండి సురేష్,మామిడాల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో వీరబాబు గౌడ్‌కు ఘన సత్కారం

### గౌడ సంఘాల అభివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపు



**కొత్త పేట / ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 7:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, కొత్తపేట నియోజకవర్గం ఏనుగు మహల్‌కు చెందిన మట్ట వీరబాబు గౌడ కు హైదరాబాదులో ఘనంగా సత్కరించారు. తెలంగాణలో సర్పంచులుగా ఎన్నికైన ప్రతినిధుల సన్మాన కార్యక్రమాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ ఘన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ట్రస్ట్ చైర్మన్ పంజాల జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మట్ట వీరబాబు గౌడ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ తరపున తనకు ఆహ్వానం రావడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. గౌడ సంఘాల అభివృద్ధి, ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తున్న తన సేవలకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించడం సంతోషాన్ని కలిగించిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గౌడ సంఘాల్లో కీలక పాత్ర పోషిస్తూ, సంఘ బలోపేతం, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో వీరబాబు గౌడ్ నిరంతరం చురుకుగా వ్యవహరిస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని గౌడ సంఘాల మధ్య సమన్వయం మరింత బలపడేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన గౌడ సంఘం నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్ట వీరబాబు గౌడ్‌ను అభినందించారు.

## సమస్యల పరిష్కారానికి తక్షణ కృషి చేసిన ఎమ్మెల్యే బండారు

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 07;**మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పర్యటన కార్యక్రమాల్లో భాగంగా మోదుకూరులో శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొనగా గ్రామంలోని ప్రజల నుంచి వినతులు,అభ్యర్థనలు స్వీకరించారు. పలు సమస్యలను ఎమ్మెల్యే బండారు అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. గ్రామ ప్రజల నుంచి సుమారు 26 వినతి పత్రాలను అందుకున్న ఆయన త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వారం, వారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందరూ ఈ కార్యక్రమాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు చుండ్రు శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ రాయుడు సుధాకర్, జనసేన నాయకులు కొత్తపల్లి నగేష్, ఎంపీడీవో ఏ.రాజు, తహసీల్దార్ ప్రకాష్ బాబు, కార్యదర్శి సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న ఆదిత్య విద్యార్థులకు ఘన అభినందనలు

అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు



**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 7:**77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాకినాడ జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రిపబ్లిక్ డే పరేడ్‌లో యూత్ రెడ్ క్రాస్ కంటింజెంట్‌లో పాల్గొన్న ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు అభినందించారు.ఈ వేడుకల్లో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలకు చెందిన కె.శ్రీ సాధ్విక్, ఎల్.రాకేష్, చ.దాలయ్య, శివరాముడు, కె.శ్రీధర్, జె.సాయి చరణ్ దినేష్‌లు యూత్ రెడ్ క్రాస్ కంటింజెంట్‌లో పాల్గొన్నారు. అనంతరం కాకినాడ రెడ్ క్రాస్ భవన్‌లో జరిగిన అభినందన సభలో ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు, ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ రిపబ్లిక్ డే క్యాంప్‌కు ఎంపిక కావడం విద్యార్థులకు గర్వకారణమని తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, యూత్ రెడ్ క్రాస్ వింగ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా, మార్చింగ్ అంశాల్లో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.రిపబ్లిక్ డే పరేడ్‌లో రెడ్ క్రాస్ వాలంటీర్లకు అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావుకు, కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, యూత్ రెడ్ క్రాస్ వింగ్ నోడల్ ఆఫీసర్టి.తేజేశ్వరరావు,డి.అశ్విని తదితర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## కాట్రేనికోన మండలంలో బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం1976పై అవగాహన కార్యక్రమం




**కాట్రేనికోన పెన్ పవర్ ఫిబ్రవరి 7:**బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం 1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, కాట్రేనికోన మండలంలోని పంచాయతీ ఆవరణలో ఆక్వా రంగ యజమానులు, వ్యాపారస్తులు మరియు వివిధ రంగాలకు చెందిన యజమానుల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

పంచాయతీ సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ టి. నాగలక్ష్మి గారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం 1976 ప్రకారం ఏ యజమానీ కూడా తన వద్ద పనిచేసే కార్మికులను నిర్బంధించడానికి అవకాశం లేదని, ప్రతి కార్మికుడికి స్వేచ్ఛగా పనిచేసుకునే హక్కు ఉన్నదని తెలిపారు. ఎవరు అయినా ఈ చట్టాన్ని ఉల్లంఘించి కార్మికులను బానిసత్వంలో ఉంచితే, సంబంధిత యజమానులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాగే, కార్మికుల హక్కులను కాపాడటం యజమానుల బాధ్యత అని, చట్టాలపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా సమస్యలను నివారించవచ్చని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అలర్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మాధవి, అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా యజమానులు బాండెడ్ లేబర్ చట్టంపై స్పష్టమైన అవగాహన పొందారని నిర్వాహకులు తెలిపారు.

## ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.





**కిర్లంపూడి/ప్రత్తిపాడు, ఫిబ్రవరి 07:** ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రత్తిపాడు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రత్తిపాడు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎల్ గోపినాధ్ అన్నారు. శనివారం ప్రత్తిపాడు మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎల్ గోపీనాథ్ ప్రత్తిపాడు లో గల సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేసినారు. ఖైదీలకు అందుతున్న భోజన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. అందరికీ న్యాయవాదులు ఉన్నారా? అందరి ఆరోగ్యం బాగున్నదా? డాక్టరు వచ్చి చెక్ చేస్తున్నారా అనే విషయాలపై ఆరా తీసి తెలుసుకున్నారు.అనంతరం బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసారు. వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం భోజనాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలందరూ క్రమశిక్షణతో మెలగాలని చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకో రాదని పెళ్లిళ్లు చేసుకుంటే వచ్చే ఇబ్బందుల గురించి తెలియపరిచినారు. విద్యార్థులందరూ మంచి ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఎదగాలని సూచించారు. తదుపరి బాలుర వసతి గృహమును సందర్శించారు.

అక్కడ విద్యార్థులకు కూడా 18 సంవత్సరాలు నిండినదే ఎవరూ కూడా బైకు డ్రైవ్ చేయరాదని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని, అనవసరంగా ఎటువంటి కేసుల్లో ఇరుక్కొని రాదని దేశాన్ని తీర్చిదిద్దే పౌరులుగా ఎదగాలని తెలియపరిచినారు. హాస్టల్ పరిసరాలన్నిటిని పరీక్షించినారు. ఈ కార్యక్రమంలో పానెల్ అడ్వకేట్ కూసుమంచి సూర్యప్రకాష్, పి ఎల్ వి రాంబాబు పాల్గొన్నారుద

## ఆలమూరు మండలంలో ఒక్కరోజే రూ.3.88కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు

- రూ.1.08 కోట్లతో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన.
- మండల చరిత్రలో ఒకేసారి 13 గ్రామాల్లో అభివృద్ధి పనులు
- కూటమి పాలనలో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 07;**కూటమి పాలనలో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండల చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో శనివారం ఒక్కరోజే 13గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు ఆలమూరు. మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా 18 రహదారులు పనులు గాను మొత్తం 3 కోట్ల 88 లక్షల రూపాయలు నిధులతో చేపడుతున్న పనులు (మడికిలో రూ.15 లక్షలు, జొన్నాడలో రూ. 40 లక్షలు, కలవచర్లలో 15 లక్షలు, నర్సిపూడిలో (2రోడ్లు)రూ. 30 లక్షలు, గుమ్ములేరులో రూ. 30 లక్షలు, సందిపూడిలో రూ. 30 లక్షలు, ఆలమూరులో (5 రోడ్లు) రూ. 80 లక్షలు, పెనికేరులో రూ. 25 లక్షలు, మోదుకూరులో రూ. 18 లక్షలు, నవాబుపేటలో రూ. 25 లక్షలు, చొప్పెల్లలో రూ. 40 లక్షలు, మూలస్థానంలో రూ. 25 లక్షలు, బడుగువారిలంకలో రూ. 15 లక్షలు, అలాగే మండలంలో 15వ ఆర్థిక సంఘం నుండి 1 కోటి 8 లక్షల రూపాయలతో 3 వెల్నెస్ సెంటర్లకు భూమి పూజతో పాటు సందిపూడిలో రూ. 36 లక్షలు, మూలస్థానంలో రూ.72 లక్షలు, ఆర్ అండ్ బి నిధుల ద్వారా 3 కోట్ల 85 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న కొత్తూరు – నర్సిపూడి రోడ్డు) ఎమ్మెల్యే బండారు అభివృద్ధి పనులు ప్రారంభించి, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఒకేరోజు రూ.3.88 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తి వెల్లువ





### ఏడువారాల నోముతో మార్మోగిన 'గోవింద' నామస్మరణ

**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 7 :**కోనసీమ తిరుమలగా ఖ్యాతిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధి శనివారం భక్తుల భక్తి శ్రద్ధలతో పులకించిపోయింది. తెల్లవారుజామునే వేలాదిగా భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శనం కోసం తరలివచ్చారు. వేకువజామున అర్చకులు అత్యంత వైభవంగా మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మీ హోమం, అలంకరణ ఉత్సవం, సుప్రభాత సేవలను నిర్వహించగా, స్వామివారి దివ్య దర్శనంతో భక్తుల హృదయాలు పరవశించాయి.మొదటి హారతితో భక్తులకు దర్శన భాగ్యం కల్పించగా, "ఓం నమో వెంకటేశాయడ గోవిందా గోవిందాడ" అనే నామస్మరణతో ఆలయ ప్రాంగణం దివ్య నాదాలతో మార్మోగింది. స్వామివారి కరుణాకటాక్షం పొందిన భక్తులు ఆనందభాష్పాలతో మొక్కులు చెల్లించుకున్నారు.ప్రత్యేకంగా శనివారం కావడంతో ఏడువారాల నోము నోసుకున్న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు ఆలయ ఆడవీధుల్లో ఏడు ప్రదక్షిణాలు నిర్వహిస్తూ నామస్మరణ చేస్తూ స్వామివారి మహిమను కీర్తించారు. ఆధ్యాత్మిక వాతావరణం ప్రతి భక్తుడిని ఆహ్లాదంతో నింపింది.

దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆర్టీసీ రవాణా సౌకర్యం మెరుగ్గా ఉండటంతో ప్రయాణం సులభతరం అయిందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు తెలిపారు.సాయంత్రం ఆలయ సన్నిధిలో విశాఖపట్నానికి చెందిన చందనా డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మాపదం నృత్య కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తి, నాట్య సమ్మేళనంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.


వాడపల్లి వెంకటేశ్వర స్వామి కృపతో తమ జీవితాల్లో శాంతి, ఐశ్వర్యం కలగాలని భక్తులు ప్రార్థిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.






# కాకినాడ జిల్లా డీఆర్వోగా పనిచేసిన జె. వెంకటరావు విశాఖపట్నం బదిలీ





**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 7:**కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడ్కోలు సభలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొని డీఆర్వో వెంకటరావును సత్కరించారు.ఆయన విశాఖ జిల్లా సింహాచలం టెంపుల్ ఈవో గా బదిలీ అయ్యారు ,ఆయన 16 నెలలపాటు జిల్లా రెవెన్యూ అధికారిగా, అలాగే ఎన్నికల నిర్వహణలో చేసిన సేవలను ప్రశంసించారు.వెంకటరావు తన ప్రసంగంలో కాకినాడ జిల్లాలో పనిచేయడం అదృష్టమని పేర్కొని, తనకు సహకరించిన జిల్లా కలెక్టర్ నుంచి కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి, పాడ పీడీ శ్రీనివాసరావు, కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్ .వి .వి సత్యనారాయణ , కాజులూరు తహసిల్దార్ జి ఆర్ ఠాగూర్, తదితర తహసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో మహిళలకు కేటాయించిన సీట్లలో నీటి గొట్టాల సర్దుబాటు!

**బస్సు టాప్ పై ఖాళీగా ఉన్న బస్సులోపలే లగేజీ పెట్టించుట సరికాదన్న మహిళలు.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 07.** అనకాపల్లి నుండి జోలాపుట్టు ఆర్టీసీ బస్సులో శనివారం మహిళలకు కేటాయించిన సీట్లలో నీటి గొట్టాల సర్దుబాటు చేయటంతో కూర్చోవాటనికి వీలులేక గత్యంతరం లేక గంటల తరబడి నిల్చోని కొందరు ప్రయాణం సాగించారు. బస్సు కిటికీలపై తాటి కాయంత అక్షరాలతో వ్రాయటం తప్ప ఆచరణలో శూన్యమని, ఇదేనా సంప్రదాయం అంటూ మహిళలు మండిపడ్డారు. బస్సు టాప్ లో ఖాళీ ఉన్నపటికీ విధులకు విరుద్ధంగా డ్రైవర్ కండక్టర్ బస్సు నెంబర్ ఏపీ 35జెడ్0095 లోపల పొడవైన నీటి గొట్టాల (లగేజి ) పెట్టించుట సరికాదని పలువురు ప్రయాణికులు అవేదన వ్యక్తం చేశారు. ఇవే కాకుండా పార్సల్స్ బుక్ చేసినప్పుడు హమాలీలు అధిక సొమ్మును బస్సులు చేస్తున్నారని, పార్సిల్ బుక్ చేసుకుంటే వచ్చిన తర్వాత మరల కొంత సొమ్మును వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బుకింగ్ లో ఒక బాక్స్ కి ఆర్టిసి కి 60 రూపాయలు చెల్లిస్తే హమాలీలకు 350 రూపాయలు చెల్లించాల్సి వస్తుందనీ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. గత వారమే అనకాపల్లి డిపో ఆర్టీసీ బస్సు ఆపకపోవడంతో డ్రైవర్ పై కొంతమంది మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన వార్త పత్రికల్లో ప్రచురితమైన విషయం తెలిసిందే. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అనకాపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# హిందు ధర్మాన్ని భూజాన ఎత్తుకున్న టీడీపీ

**కర్నూలు ఫిబ్రవరి 8, పెన్ పవర్ :** భారతీయ జనతా పార్టీతో సుదీర్ఘకాలం ప్రయాణిస్తూ వస్తోంది తెలుగుదేశం పార్టీ. అయితే ఎన్నడూ హిందుత్వ వాదాన్ని తెలుగుదేశం పార్టీ తెర ముందుకు తేలేదు. చంద్రబాబు సైతం ఎన్నడు మాట్లాడిన దాఖలాలు లేవు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ కూడా హిందుత్వవాదంపై మొగ్గు చూపలేదు. కానీ ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని డిఫెన్స్ లో పడేయడానికి హిందూ ధర్మాన్ని భుజానికి ఎత్తుకున్నారు చంద్రబాబు. ఇది చంద్రబాబులో స్పష్టమైన మార్పు అని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. ఇంకోవైపు తిరుమల ఏడుకొండల వాడి ప్రతిష్టను తగ్గించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని కొత్త నినాదాన్ని అందుకున్నారు చంద్రబాబు. ఏపీలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా తిరుమల వెంకటేశ్వర స్వామికి కోట్లాదిమంది భక్తులు ఉన్నారు. ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరింత ఇబ్బంది కలిగించే విషయమే.అయితే ఏపీలో కూటమి ఐక్యత లేకుండా పోతేనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం దక్కుతుందని విజయసాయి రెడ్డి లాంటి వారు కూడా వ్యాఖ్యానించారు. కానీ ఎప్పుడైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అటాక్ చేయడం ప్రారంభించిందో.. ఆ మూడు పార్టీల మధ్య బంధం మరింతగా పెరిగింది. ఈ రెండేళ్లలో తొలిసారి కూటమి నేతలు ఒకే వేదిక పైకి వచ్చారు. తిరుమల లడ్డు వివాదాన్ని తెరపైకి తీసుకురావడం తమకు కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. కూటమి ఐక్యత ఒకవైపు.. హిందుత్వవాదం ఇంకోవైపు.. గోవిందుడి పైనే కుట్రగా అభివర్ణించడం ద్వారా ఓటు బ్యాంకు ఏకీకరణ మరోవైపు అన్నది వ్యూహంగా కనిపిస్తోంది.ఆంధ్రప్రదేశ్ కు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా వ్యవహరించారు చంద్రబాబుఉమ్మడి రాష్ట్రానికి 9 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ కు తొలి సీఎంగా కూడా ఆయన వ్యవహరించారు. ఇప్పుడు రెండోసారి కూడా ఆయనే బాధ్యతలు చేపట్టారు. మరోవైపు తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘకాలం అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రతిపక్ష నేతగా, జాతీయస్థాయిలో సంకీర్ణ ప్రభుత్వాల సారధిగా కూడా వ్యవహరించారు. కానీ ఏ రోజు కూడా ఆయన హిందుత్వ వాదాన్ని తెరపైకి తేలేదు. జగన్మోహన్ రెడ్డి అవినీతి, వివేకానంద రెడ్డి హత్య వంటి అంశాలను ఎక్కువగా ప్రస్తావించేవారు. కానీ ఇప్పుడు తిరుమల వెంకన్న ప్రస్తావన తీసుకురావడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉన్నట్లు అర్థమవుతుంది. చూడాలి మరి ఇది ఎంతవరకు వర్కౌట్ అవుతుందో..



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అనంత, శ్రీ సత్యసాయి జిల్లాలకు మహర్దశ

**అనంతపురం, ఫిబ్రవరి 8, పెన్ పవర్:** ఇటీవల కేంద్రం రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్లలో ఏపీకి కూడా స్థానం దక్కింది. ఈ క్రమంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో కూడా ఖరీదైన ఖనిజాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ జరుగుతోంది. ప్రస్తుతం అక్కడ సర్వేతో పాటుగా పరిశోధనలు చేపట్టారు. అలాగే కడప జిల్లాలో కూడా ఖనిజాలు ఉన్నాయి.రాయలసీమను రతనాల సీమగా పిలుస్తారు.. అంతటి పేరు పొందిన ప్రాంతంలో ఇప్పటికి వజ్రాల వేట జరుగుతోంది. వర్షాకాలంలో పొలాల్లో వజ్రాలు బయటపడుతుంటాయి. అయితే రాయలసీమలో రత్నాల కంటే ఖరీదైన ఖనిజ సంపద ఉందని తెలుస్తోంది. కేంద్రం ఇటీవల ప్రకటించిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లో ఉమ్మడి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు స్థానం దక్కింది. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ చేయనున్నట్లు తెలుస్తోంది.అనంతపురం జిల్లాలో 2023లో హైదరాబాద్‌కు చెందిన నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పరిశోధనలు చేసింది. పలు ప్రాంతాల్లో కొన్ని ఖనిజాలు (నియోబియం, నియోడైమియం, సిరియం, లాంథనం, ప్రాసోడైమియం,స్కాండియం, జిక్రోనియం, లిథియం) ఉన్నట్లు గుర్తించారట. ఈ ఖనిజాలను ఎయిర్‌క్రాఫ్ట్, స్మార్ట్‌ఫోన్లు, విండ్ టర్బైన్స్, కంప్యూటర్లు వంటి వాటిలో కూడా ఉపయోగిస్తారని చెబుతున్నారు. లిథియం చాలా అరుదగా దొరికే నిక్షేపాలలో ఒకటి.. తాడిమర్రి, తురకవారిపల్లి, దాడితోట ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారట. అనంతపురం జిల్లాతోపాటుగా కడప జిల్లాలో (పార్నపల్లె, లోపటనూతల) కూడా పరిశోధనలు చేయగా.. అక్కడ కూడా లిథియంను గుర్తించారట.ఈ లిథియంను ఎక్కువగా బ్యాటరీలలో వినియోగిస్తారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాలతో పాటుగా డిజిటల్ కెమెరాలు, మొబైల్స్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ మేరకు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఈ ఖనిజాల కోసం చేస్తున్నారు. ఏఎండీ, జీఎస్ఐ, ఎన్‌జీఆర్ఐ క్షేత్రస్థాయిలో పరిశోధనలతో పాటుగా హెలికాప్టర్ సర్వే కూడా చేపట్టారు.కేంద్రం ఇటీవల రేర్ ఎర్త్ కారిడార్లకు సహకారం అందిస్తామని తెలిపింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా తమిళనాడు, ఒడిశా, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. సముద్ర తీరంలో బీచ్‌శాండ్ ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా అరుదైన ఖనిజాలు ఉన్నట్లు తేలింది. గతంలో విశాఖఫట్నంతో పాటుగా తూర్పుగోదావరి జిల్లాల్లో పరిధిలో బాక్సైట్ నిల్వలు గుర్తించిన సంగతి తెలిసిందే. చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో బంగారం ఖనిజాన్ని గుర్తించిన సంగతి తెలిసిందే. వాటితో పాటుగా పైన తెలిపిన ఖనిజాలను కూడా గుర్తించారు. వీటి తవ్వకాలకు ముందుకొచ్చేవారికి కేంద్రం నుంచి ప్రోత్సాహం అందిస్తారు.

## తిరుపతిలో స్పేస్ సిటీ

**తిరుపతి, ఫిబ్రవరి 8, పెన్ పవర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు త్వరలోనే ప్రారంభం కానుంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ వద్ద 2800 ఎకరాలలో దీనిని ఏర్పాటు చేయనున్నారు. అయితే స్పేస్ సిటీ ప్రాజెక్టు తొలి విడత ప్రారంభానికి రంగం సిద్ధమైంది. మరో రెండు నెలల్లో తొలివిడతను ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. తొలి విడతలో 570 ఎకరాలలో కోర్ ఇండస్ట్రియల్ యాక్టివిటీస్ మొదలు పెడతారు. ఈ ప్రాజెక్టుతో తిరుపతి జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు చెప్తున్నారు,.ఏపీలో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట ప్రారంభానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పేస్ సిటీ ప్రాజెక్టు తొలి విడతను త్వరలోనే ఏపీ ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిసింది. తిరుపతిలో 2800 ఎకరాలలో స్పేస్ సిటీ ప్రాజెక్టు చేపడుతున్నారు. మరో రెండు నెలలలో ఈ ప్రాజెక్టు తొలి విడతను చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. రీసెర్చ్, శాటిలైట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఏరోస్పు టెక్నాలజీ హబ్‌గా ఈ స్పేస్ సిటీని తీర్చిదిద్దాలని ప్రణాళికలు రచిస్తున్నారు.తిరుపతి జిల్లాలోని బుచ్చినాయుడు కండ్రిగ ప్రాంతంలో ఈ మెగా స్పేస్ సిటీ ప్రాజెక్టు చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. స్పేస్ సిటీ ప్రాజెక్టు మొదటి దశలో 570 ఎకరాలలో 140 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కోర్ ఇండస్ట్రియల్ యాక్టివిటీస్ మొదలు పెడతారు. మిగతా భూమిని రెసిడెన్సియల్ జోన్లు, ఇన్‌స్ట్యూషనల్ క్యాంపస్, లాజిస్టిక్ పార్కులు, అంతర్గత రహదారుల అభివృద్ధి , హైస్పీడ్ ఇంటర్నెట్, కరెంట్, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగిస్తారు.మరోవైపు స్పేస్ సిటీలో ఉపగ్రహాల అసెంబ్లింగ్, ఇంటిగ్రేషన్ యూనిట్లు, టెస్టింగ్,క్యాలిబరేషన్ ల్యాబులు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్లు వంటివి ఏర్పాటు చేయనున్నాయి. అలాగే స్పేస్ టెక్నాలజీ స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ హబ్స్, డేటా అనలిటిక్స్, డిఫెన్స్ అప్లికేషన్స్, అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్స్ వంటివి అందుబాటులో ఉండనున్నాయి. మరోవైపు స్పేస్ సిటీ నిర్మాణం కోసం ఈ ప్రాంతాన్ని కూడా వ్యూహాత్మకంగా ఎంచుకున్నారు. సమీపంలోనే సతీష్ ధావన్ స్పేస్ సెంటర్, శ్రీహరికోట ఉండటం, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం దగ్గరలో ఉండటం, జాతీయ రహదారులు, పోర్టులకు సమీపంలో ఉండటం కూడా కలిసి వస్తోంది.ఈ స్పేస్ సిటీ ప్రాజెక్టు ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను పెద్దఎత్తున ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే రోజులలో స్పేస్ సిటీ ద్వారా 25 వేలకోట్ల రూపాయల పెట్టుబడులను స్పేస్ రంగంలో రాబట్టాలని ప్రణాళికలు రచిస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు.స్పేస్ సిటీ ప్రాజెక్టు ద్వారా ఇంజనీర్లు, సైంటిస్టులు, టెక్నీషియన్లు, డేటా స్పెషలిస్టులు, మిగతా అనుబంధ రంగాల వారికి ఉద్యోగాలు లభిస్తాయని చెప్తున్నారు. మరోవైపు స్పేస్ సిటీ ప్రాజెక్టుకు సంబంధించి ప్రాథమిక సర్వేలు, పర్యావరణ అంచనాలు, స్థానికులతో చర్చలు పూర్తి అయ్యాయి. ఈ నేపథ్యంలో మరో రెండు నెలలలో స్పేస్ సిటీ తొలివిడత ప్రారంభిస్తారని సమాచారం.

## కేడర్ లో కనిపించని జోష్
## దాడులు జరిగిన చోటే కనపిస్తారా

**విజయవాడ, గుంటూరు, ఫిబ్రవరి 8,పెన్ పవర్ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కేవలం పరామర్శలకు మాత్రమే పరిమితమవుతున్నారు. ఇప్పటికే రెండేళ్ల కాలం పూర్తయింది. దీంతో పరామర్శలు ఆపేసి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. వైసీపీ గత ఎన్నికల్లో కేవలం పదకొండు నియోజకవర్గాల్లోనే గెలిచింది. మిగిలిన 164 నియోజకవర్గాల్లో పార్టీ ఆశించినంత మాత్రం బాగా లేదు. అక్కడ క్యాడర్ కు, నేతలకు మధ్య గ్యాప్ పెరిగింది. రెండేళ్లవుతున్నా నేతలు కొందరు కార్యకర్తలను దగ్గరకు తీసుకోవడం లేదు. దీంతో జగన్ జిల్లాల పర్యటన చేయాలంటున్నారు. పాదయాత్ర సంగతి తర్వాత.. అది ఏడాదిన్నర తర్వాత కాని మొదలు కాదు. కానీ ఈలోపు పార్టీలోని క్యాడర్ ను, లీడర్ ను యాక్టివ్ చేయాలంటే ఖచ్చితంగా జిల్లాలకు వెళ్లి నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేయాలని నేతలు కోరుతున్నారు.ఇప్పటికీ రాయలసీమలోని ఒకటి రెండు జిల్లాలు మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో పార్టీ యాక్టివ్ గా లేదు. జగన్ బయటకు వచ్చినప్పుడు మాత్రం కార్యకర్తలు అభిమానంతో వచ్చి జగన్ కు స్వాగతం చెబుతున్నారు. జగన్ ను చూసేందుకు పోటీ పడుతున్నారు. కానీ చాలా నియోజకవర్గాల్లో పరిస్థితి మాత్రం ఇంకా మెరుగుపడలేదన్నది చాలా మంది బహిరంగంగానే చెబుతున్నారు. పార్టీ పదవులను పూర్తిగా చేపట్టలేదు. బూత్ లెవెల్ కమిటీల నియామకం చాలా చోట్ల జరగకపోవడాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. పాత నేతలే తిరిగి పోటీ చేస్తారన్న భావనతో కొత్త వారు నియోజకవర్గంలో నాయకత్వ బాధ్యతలను చేపట్టేందుకు ముందుకు రావడం లేదని గట్టిగా పార్టీ నేతలే విమర్శిస్తున్నారు.ద్వితీయ శ్రేణి నేతలు కొంత గట్టిగానే ఉన్నప్పటికీ నియోజకవర్గ స్థాయి నేతలు మాత్రం అప్పుడే ఎందుకన్నట్లు కొంత ఇంకా ఆలోచనలో ఉన్నారు. జగన్ పాదయాత్ర సమయానికి బయటకు వచ్చి యాక్టివ్ అయితే బాగుంటుందని వారి వ్యాపారాలు, మిగిలిన వ్యక్తిగత వ్యవహారాల్లో మునిగిపోయారు. 175 నియోజకవర్గాల్లో 2019 ఎన్నికల్లో గెలిచిన 151 మందిలో పది నుంచి పదిహేను మందికి మించి యాక్టివ్ గా లేరు. ఇది నిజం. పరామర్శ చేయవచ్చు. తప్పులేదు. కానీ అదే సమయంలో జగన్ జిల్లాలకు వచ్చి కార్యకర్తలతో ముఖాముఖి సమావేశాలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎక్కువగా వినపడుతుంది.

# కాపు కాస్తామంటున్న వైసీపీ
# సామాజిక లెక్కల్లో జగన్ టీమ్



**గుంటూరు, ఫిబ్రవరి 8 పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త రాజకీయ దారులను వెతుకుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన ఆలోచనలు సాధారణ విశ్లేషణలకు భిన్నంగా ఉంటాయని, ఓటమి తర్వాత మరింత జాగ్రత్తగా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారని అనుచరులు అంటున్నారు. రాజకీయాల్లో ఓడిన చోటే తిరిగి బలం పెంచుకోవడం ఒక సంప్రదాయం. జగన్ కూడా అదే మార్గాన్ని ఎంచుకుని, పాత పద్ధతులకు బదులుగా కొత్త వ్యూహాలపై నమ్మకం పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. వైసీపీ ఓటమికి కారణమైన రాజకీయ, సామాజిక పరిణామాలను ఆయన లోతుగా అధ్యయనం చేస్తున్నారని ఇటీవల ఆయన ప్రసంగాలు సూచిస్తున్నాయి.ఈ వ్యూహాల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు) పాత్ర కీలకంగా మారుతోంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ ఆయనకు మంత్రి పదవి దక్కేందుకు మూడున్నర దశాబ్దాలు పట్టింది. వైఎస్సార్ అనుచరుడిగా కాంగ్రెస్‌లో పనిచేసినా, ఉమ్మడి ఏపీలో ఎమ్మెల్యేగా గెలవలేకపోవడం ఆయన రాజకీయ ప్రయాణాన్ని నెమ్మదింపజేసింది. అయితే వైసీపీ ఏర్పడ్డాక జగన్ ఆయనకు ప్రాధాన్యత ఇచ్చారు. 2022లో మంత్రి పదవి ఇవ్వడమే కాకుండా, తాజాగా కాపులలో "టైగర్" అంటూ బిరుదు ఇచ్చి ముందుకు తెచ్చారు.జగన్ రాజకీయ లెక్కల్లో కాపు సామాజిక వర్గం ముఖ్యంగా కనిపిస్తోంది. 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపులో వారి మద్దతు కీలకంగా నిలిచింది. అప్పట్లో ముద్రగడ పద్మనాభం (ఉద్యమం కూడా కలిసివచ్చి, గోదావరి జిల్లాలు ( వైసీపీకి బలంగా మారాయి. కానీ 2024 నాటికి పరిస్థితి పూర్తిగా మారింది. పవన్ కళ్యాణ్ రూపంలో కాపులకు బలమైన నాయకుడు రావడం, ఆయన చంద్రబాబు నాయుడు తో జట్టు కట్టడం వల్ల రాజకీయ సమీకరణలు తారుమారు అయ్యాయి. ఈ మార్పుతో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది.ఈ నేపథ్యంలో అంబటి రాంబాబు ఘటనను జగన్ వ్యూహాత్మకంగా ఉపయోగించుకుంటున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అంబటి కుమార్తె మౌనిక మీడియాతో మాట్లాడుతూ తమపై అధికార దుర్వినియోగం జరుగుతోందని ప్రశ్నించడం కాపు వర్గాల్లో చర్చకు దారి తీసింది. జనసేన మద్దతుతో అధికారంలోకి వచ్చిన టీడీపీ ) తమపైనే బలప్రయోగం చేస్తుందా అనే సందేహాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇది నేరుగా రాజకీయ నేతలకు కాకపోయినా, కాపు సమాజంలో భావోద్వేగాలను రేకెత్తించడానికే అన్న విశ్లేషణ ఉంది.గుంటూరు జిల్లా లో జగన్ పర్యటన సమయంలో కాపు జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్పందన కనిపించిందని అంటున్నారు. అంబటి రాంబాబు భవిష్యత్తులో తన సామాజిక వర్గాన్ని ఎంతవరకు పోలరైజ్ చేయగలుగుతారన్నది కీలక ప్రశ్నగా మారింది. వంగవీటి రంగా అనుచరుడిగా గతంలో కాపునాడు కార్యక్రమాల్లో పనిచేసిన నేపథ్యం ఆయనకు ఉంది. ఇప్పుడు వైసీపీ ఆయనను ముందుకు తెస్తూ కొత్త గుర్తింపునివ్వాలని చూస్తోంది. అంబటి విడుదల తర్వాత ఆయనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆలోచన కూడా పార్టీ వర్గాల్లో ఉంది. కూటమి వర్సెస్ అంబటి అంశం రాబోయే రోజుల్లో మరింత వేడెక్కె అవకాశముంది. ఈ మొత్తం వ్యవహారంలో జగన్ వేసిన అడుగు వ్యూహాత్మకమా కాదా అన్నది రాజకీయ ఫలితాలే తేల్చాలి.

**అంబాసిడర్ స్థాయికి అంబటి**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రమోషన్ పొందాలన్నా.. పదవులు దక్కించుకోవాలని అనుకున్నా ప్రత్యర్థి పార్టీల నాయకుల మీద బూతులతో విరుచుకుపడాలి. ఆయా పార్టీల నేతల ఇళ్లపై కర్రలతో దాడులకు దిగాలి. లేకుంటే నిత్యం జగన్మోహన్ రెడ్డికి వీర విధేయుడుగా ఉంటూ ఆయన నామస్మరణ చేయాలి. ఆయన అడుగులకు మడుగులు వత్తాలి. అప్పుడే వారికి పదవులు లభిస్తాయి. పిలిచి మరి పదవులు కట్టబెడతారు. వైయస్సార్ కాంగ్రెస్ ఐదేళ్ల హయాంలో జరిగింది కూడా అదే.ఏదైనా మంత్రి పదవి నిర్వర్తిస్తే వారి శాఖలో ప్రగతి చూస్తారు. కానీ వైసీపీ హయాంలో శాఖల ప్రగతి కంటే ప్రత్యర్థులపై బూతులతో విరుచుకుపడే మంత్రులే అధికం. కొడాలి నాని కి తొలి మూడేళ్లు పదవి ఇచ్చారు జగన్. చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడనిదే పొద్దు గడవదు అన్నట్టు ఉండేది కొడాలి నాని పరిస్థితి. ఆ స్థాయిలో జగన్మోహన్ రెడ్డిని మెప్పించారు కనుక కొడాలి నానికి మంత్రి పదవి దక్కింది. ఏకంగా పౌరసరఫరాల శాఖ మంత్రిగా అవకాశం కల్పించారు. అంతెందుకు జోగి రమేష్ విషయంలో కూడా అదే జరిగింది. ఆయన చంద్రబాబు ఇంటి మీదకు కర్రలతో దాడికి తెగబడినందుకే జోగి రమేష్ కు ఏకంగా గృహ నిర్మాణ శాఖ మంత్రిగా క్యాబినెట్ లో చోటు కల్పించారు జగన్మోహన్ రెడ్డి.సొంత సామాజిక వర్గాన్ని జగన్ కోసం కించపరిచారు పేర్ని నాని ఇక అంబటి రాంబాబు గురించి చెప్పనవసరం లేదు. అప్పటికీ ఇప్పటికీ ఆయన నోరు అదుపులోకి రావడం లేదు. పోసాని కృష్ణ మురళి అయితే పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన కుటుంబాన్ని నీచాతి నీచంగా దూషించారు. ఏకంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కించుకున్నారు. ఇక రోజా గురించి చెప్పనవసరం లేదు. రోజా గురించి చెప్పనవసరం లేదు. బూతు సైగలతో,, చిల్లర మాటలతో ప్రత్యర్థులను రెచ్చగొట్టేవారు. రెచ్చిపోయేవారు. అందుకు ఆమె పర్యాటక శాఖ మంత్రి పదవి పొందారు. ఇలా జగన్ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయ హద్దులు చెరిపేసి దిగజారి ప్రవర్తించిన ప్రతి ఒక్కరికి పదవులు దక్కాయి. ఇప్పుడు అంబటి రాంబాబుకు ఏ స్థాయిలో ప్రమోషన్ దక్కుతుందో చూడాలి.

# అఫెన్స్ మూడ్ లోకి కల్తీ నెయ్యి,...

**విజయవాడ, ఫిబ్రవరి 8, పెన్ పవర్ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా ప్రకంపనలు సృష్టిస్తున్న కల్తీ నెయ్యి వ్యవహారం, అనూహ్యంగా అధికార కూటమి పార్టీల మధ్య సరికొత్త ఐక్యతకు పునాది వేసింది. విపక్షాల విమర్శలు, సాంకేతిక అంశాల నడుమ కొంత డిఫెన్స్ ధోరణిలో ఉన్నట్లు కనిపించిన టీడీపీ, జనసేన, బీజేపీలు ఇప్పుడు ఎదురుదాడికి సిద్ధమయ్యాయి. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఆధ్యాత్మిక భావోద్వేగ అంశంగానే కాకుండా, రాజకీయ అస్తిత్వ పోరాటంగా మారింది. ఆరంభంలో ఈ విషయంలో కొంత తడబడినట్లు కనిపించిన అధికార కూటమి, ఇప్పుడు పూర్తిస్థాయి అప్రమత్తతతో విపక్షాలకు చెక్ పెట్టేందుకు సిద్ధమైంది.కల్తీ నెయ్యి అంశంలో సిట్ విచారణ, సుప్రీంకోర్టు వ్యాఖ్యలు, సీబీఐ ప్రమేయం వంటి అంశాలను అస్త్రాలుగా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్లు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి నిర్ణయించింది. కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా గట్టి సమాధానం ఇవ్వకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని గ్రహించిన కూటమి నేతలు, గురువారం ఉమ్మడిగా మీడియా ముందుకు రావడం ఒక కీలక మలుపు.వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కూడిన ఒక అంతర్గత సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం ఈ వ్యూహంలో అత్యంత కీలకమైన భాగం. క్షేత్రస్థాయిలో ప్రజలకు కల్తీ జరిగిన తీరును, గత ప్రభుత్వ హయాంలో జరిగిన టెండర్ల ప్రక్రియను వివరించాలని నిర్ణయించాయి. సిట్ విచారణలో వెల్లడవుతున్న కీలక అంశాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకురావాలని, సోషల్ మీడియాలో విపక్షాలు చేస్తున్న నెగటివ్ ప్రచారాన్ని మూడు పార్టీల ఐటీ విభాగాలు సమన్వయంతో తిప్పికొట్టాలని తీర్మానించాయి.ఈ అంశంలో పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. దీనికి బీజేపీ జాతీయ స్థాయి మద్దతు కూడా తోడవడంతో, కూటమి మధ్య సైద్ధాంతిక సారూప్యత మరింత పెరిగింది. చంద్రబాబు అనుభవం, పవన్ కల్యాణ్ భావోద్వేగ సందేశం, బీజేపీ జాతీయ అండదండలు కలగలిసి వైసీపీని రాజకీయంగా ఇరకాటంలోకి నెట్టేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి.సాధారణంగా కూటమి ప్రభుత్వాల్లో పార్టీల మధ్య చిన్నపాటి భేదాభిప్రాయాలు సహజం. కానీ, ఈ నెయ్యి కల్తీ వ్యవహారం ఆ గ్యాప్‌ను పూడ్చేందుకు ఉపయోగపడింది. విచారణ సంస్థల క్లీన్ చిట్ రాకముందే వైసీపీ హడావుడి చేస్తోందని, దీన్ని ఎదుర్కోవడంలో డైలమా వీడిపోయిందని స్పష్టమవుతోంది. ప్రభుత్వ గొంతు కంటే కూటమి గొంతు బలంగా వినిపిస్తేనే ఫలితం ఉంటుందని గుర్తించడం కూటమి పరిణతికి నిదర్శనం.మొత్తానికి, వైసీపీ విసిరిన సవాల్‌ను కూటమి పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. ఈ ఉమ్మడి పోరాటం కేవలం కల్తీ నెయ్యి అంశానికే పరిమితం కాకుండా, భవిష్యత్తులో ఇతర పాలనాపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి కూడా ఒక నమూనాగా మారే అవకాశం ఉంది. సమన్వయం మెరుగుపడడం వల్ల ఏపీ రాజకీయాల్లో కూటమి మరింత బలోపేతం కానుంది.దిల్లీలోని అరిస్టో కెమికల్స్ నుంచి భోలేబాబా డెయిరీ డైరెక్టర్లు దాదాపు 8,900 కిలోల లాక్టిక్ యాసిడ్, లబ్సాను కొనుగోలు చేసినట్లు ఆధారాలు దొరికాయి. పామాయిల్, పామ్ కెర్నెల్ ఆయిల్ వంటి చౌకరకం నూనెలకు ఈ రసాయనాలను కలిపితే, అవి అచ్చం నెయ్యికి ఉండే రంగు, రుచి, వాసనను సంతరించుకుంటాయి. ల్యాబ్ పరీక్షల్లో కూడా ఇది నెయ్యి అని నమ్మించేలా చేసేందుకు బీటా–కెరోటిన్ , ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్ వంటి మిశ్రమాలను కూడా జోడించారు. దాదాపు 57.56 లక్షల కిలోల నూనెను ఇలా రసాయనాలతో కల్తీ చేసి తితిదేకు (తిరుమల తిరుపతి దేవస్థానం) నెయ్యి పేరుతో అంటగట్టారు ఆహార భద్రతా చట్టం ప్రకారం పాలు, నెయ్యి వంటి ఉత్పత్తుల్లో లబ్సా వాడటం పూర్తిగా నిషేధం. ఈ రసాయనం కలిసిన పదార్థాలను తీసుకుంటే జీర్ణాశయం దెబ్బతినడం, పేగులకు గాయాల వ్వడం, కాలేయ వ్యాధులు తలెత్తుతాయి.

# ఛీ.. తూ.. ఇదీ ఒక గెలుపేనా..

## పాకిస్తాన్ జట్టును పొట్టుపొట్టు తిడుతున్న ఫ్యాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** గెలిచినా తిడతారు.. ఓడినా తిడతారు.. ఆడినా తిడతారు.. ఆడకపోయినా తిడతారు.. పాకిస్తాన్ జట్టు దుస్తితి ఇలా ఉంది. టీ 20 వరల్డ్ కప్ ఫస్ట్ డే.. గ్రూప్ ఏలో ఉన్న పాక్ జట్టు.. ఫస్ట్ మ్యాచ్ గా నెదర్లాండ్స్ టీంపై ఆడింది. పాకిస్తాన్ గెలిచింది. గెలిస్తే సంబరాలు చేసుకోవాలి కదా.. మరి తిడతారు ఏంటీ అంటారు.. అక్కడికే వస్తున్నాం.. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 20 ఓవర్లలో 147 పరుగులు చేసింది. ఆ తర్వాత 148 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగింది పాకిస్తాన్. నెదర్లాండ్స్ జట్టు.. పిల్ల బచ్చా టీం.. క్రికెట్‌లో పిల్లకూన జట్టు.. పాకిస్తాన్ ఏమో పెద్ద పులి లెక్క ఫీలయ్యారు పాక్ ఫ్యాన్స్.. గ్రౌండ్‌లో సీన్ రివర్స్ అయ్యింది.. పాకిస్తాన్ జట్టు.. 148 పరుగుల టార్గెట్ ఛేజ్ చేయటానికి ఏకంగా 20 ఓవర్ల 3 బంతులు తీసుకుంది. అంటే జస్ట్ మూడు బంతులు మిగిలి ఉండగా.. టార్గెట్ ఛేజ్ చేసి గెలిచింది. ఇక్కడే పాకిస్తాన్ జనం.. పాక్ క్రికెట్ అభిమానులు రగిలిపోయారు..పిల్లకూన నెదర్లాండ్స్ .. 148 పరుగుల టార్గెట్ ఛేజ్ చేయటానికి 19 ఓవర్లు తీసుకోవటం ఏంటీ.. అంటే చచ్చీచెడీ.. కష్టపడి గెలవటం ఏంటీ... నెదర్లాండ్స్ బౌలర్లు అంతలా పాక్ జట్టును వణికించారా.. ఇలా అయితే మిగతా జట్లతో ఇంకేం ఆడతారు.. అంటూ తిట్టిపోస్తున్నారు పాకిస్తాన్ జనం.. ఫ్యాన్స్.. 2026లో పాకిస్తాన్ జట్టు బోణీ కొట్టింది. నెదర్లాండ్స్‌శ్రీపై 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పాక్.. నెదర్లాండ్స్ జట్టును 19.5 ఓవర్లలో 147 పరుగులకు కట్టడి చేసింది. నెదర్లాండ్స్ జట్టు ఏడు వికెట్లు నష్టపోయి పాక్ ముందు 148 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. పాకిస్తాన్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 19.3 ఓవర్లకే 148 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

పాక్ బ్యాటర్లలో ఫర్హాన్ 47 పరుగులతో రాణించాడు. ఫహీమ్ అశ్రఫ్ 29 (నాటౌట్), అయూబ్ 24, బాబర్ అజమ్ 15, సల్మాన్ అఘా 12, మహ్మద్ నవాజ్ 6, షాహిద్ అఫ్రీదీ 5 (నాటౌట్)గా నిలిచారు. నెదర్లాండ్స్ బ్యాటర్లలో స్కాట్ ఎడ్వర్డ్ 37, బాస్ డి లీడే 30, మైకేల్ లెవిట్ 24, ఆర్యన్ దత్ 13 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో సల్మాన్ మీర్జాకు 3 వికెట్లు, మహ్మద్ నవాజ్ 2, అబ్రార్ అహ్మద్ 2, అయూబ్ 2, అఫ్రీదీకి ఒక వికెట్ దక్కింది. నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్ 2, పాల్ వాన్ మికరెన్‌శ్రీకు 2, వాన్ బీక్, కైల్ క్లైన్, రోలోఫ్ వాన్ డెర్ మెర్వేకు తలో వికెట్ దక్కింది.

# టీ20 వరల్డ్ కప్: రాణించిన హెట్మెయర్... విండీస్ 20 ఓవర్లలో 182-5

**టీ20 వరల్డ్ కప్ లో వెస్టిండీస్ వర్సెస్ స్కాట్లాండ్**


**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న స్కాట్లాండ్**

**20 ఓవర్లలో 5 వికెట్లకు 182 పరుగులు చేసిన వెస్టిండీస్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా స్కాట్లాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు భారీ స్కోరు సాధించింది. మిడిలార్డర్ బ్యాటర్ షిమ్రోన్ హెట్మెయర్ (64) హాఫ్ సెంచరీతో చెలరేగడంతో, నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. ఫలితంగా స్కాట్లాండ్ ముందు 183 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన స్కాట్లాండ్ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌కు ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (35), షాయ్ హోప్ (19) ఓ మోస్తరు ఆరంభాన్ని ఇచ్చారు. అయితే, ఆ తర్వాత షిమ్రోన్ హెట్మెయర్ స్కాట్లాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 36 బంతుల్లో 2 ఫోర్లు, 6 భారీ సిక్సర్లతో 64 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి రోవ్‌మన్ పావెల్ (24), షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ (26) కూడా వేగంగా ఆడి తమ వంతు సహకారం అందించారు.స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్ కర్రీ అద్భుతంగా బౌలింగ్ చేసి, 4 ఓవర్లలో కేవలం 23 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. సఫ్యాన్ షరీఫ్, మైఖేల్ లీస్క్, డేవిడ్‌సన్ తలో వికెట్ తీశారు.అనంతరం 183 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ ఆరంభంలోనే వికెట్ కోల్పోయింది. తాజా సమాచారం అందేసరికి స్కాట్లాండ్ 2.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 19 పరుగులతో ఆడుతోంది. జేసన్ హోల్డర్ బౌలింగ్‌లో మైఖేల్ జోన్స్ (1) ఔటయ్యాడు.

# రంగంలోకి శ్రీలంక.. భారత్‌తో మ్యాచ్‌పై పునరాలోచనలో పాకిస్థాన్?






**భారత్‌తో మ్యాచ్ బాయ్‌కాట్‌పై పునరాలోచించాలని పాక్‌ను కోరిన శ్రీలంక**

**మ్యాచ్ జరగకపోతే తీవ్ర ఆర్థిక నష్టాలు తప్పవన్న శ్రీలంక క్రికెట్ బోర్డు**

**శ్రీలంక అభ్యర్థనపై తమ ప్రభుత్వంతో మరోసారి సంప్రదిస్తామన్న పీసీబీ**

**సోమవారం నాటికి ఈ అంశంపై తుది నిర్ణయం వెలువడే అవకాశం**

**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలన్న నిర్ణయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) పునరాలోచనలో పడింది. ఈ మ్యాచ్‌ను నిర్వహించకపోతే తీవ్రంగా నష్టపోతామని టోర్నీ సహ ఆతిథ్య దేశమైన శ్రీలంక విజ్ఞప్తి చేయడంతో... పీసీబీ ఈ అంశాన్ని మరోసారి తమ ప్రభుత్వంతో సంప్రదించాలని భావిస్తోంది.ఈ నెల 15న కొలంబో వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరించొద్దని కోరుతూ శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) పీసీబీకి ఒక ఈమెయిల్ పంపింది. ఈ కీలక మ్యాచ్ రద్దయితే తమ బోర్డుకు గేట్ మనీ, హాస్పిటాలిటీ అమ్మకాల రూపంలో భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని ఎస్ఎల్‌సీ అధ్యక్షుడు షమ్మీ సిల్వా.. పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీకి నేరుగా వివరించారు. అంతేకాకుండా ఇది శ్రీలంకలో టోర్నమెంట్ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

శ్రీలంకతో పాకిస్థాన్‌కు ఉన్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా వారి అభ్యర్థనను తేలిగ్గా తీసుకోలేమని పీసీబీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం దేశంలో లేని మొహ్సిన్ నఖ్వీ, తిరిగి వచ్చాక ఈ విషయాన్ని పాక్ ప్రధాని దృష్టికి తీసుకెళతానని షమ్మీ సిల్వాకు హామీ ఇచ్చారు. శ్రీలంక విజ్ఞప్తిని పాకిస్థాన్ తిరస్కరించిందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని, సోమవారం నాటికి దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.వాస్తవానికి పాకిస్థాన్ జట్టు టీ20 వరల్డ్ కప్‌లో ఆడేందుకు ఆ దేశ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, భారత్‌తో మ్యాచ్ ఆడకుండా నిబంధన విధించింది. దీంతో పీసీబీ ఈ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు ప్రకటించింది. గతంలో పాకిస్థాన్ పర్యటనలో తమ ఆటగాళ్లకు భద్రతాపరమైన ఆందోళనలు ఎదురైనప్పుడు, శ్రీలంక ప్రభుత్వం తమ జట్టును వెనక్కి పిలవకుండా టూర్‌ను పూర్తి చేసేలా ఆదేశించిందని, ఈ నేపథ్యంలో శ్రీలంక విజ్ఞప్తికి ప్రాధాన్యం ఏర్పడిందని విశ్లేషకులు అంటున్నారు.

# సొంత సంపాదన : ఈ టాలీవుడ్ హీరోల ఆస్తి ఎన్ని కోట్లంటే?







టాలీవుడ్ హీరోలు అంటే కేవలం వెండితెరపై మెరిసే నటులే కాదు, వారు పక్కా బిజినెస్ మైండ్ ఉన్న సంపన్న వ్యక్తులు కూడా. సినిమాల ద్వారా వచ్చే రెమ్యూనరేషన్‌తో పాటు రియల్ ఎస్టేట్, స్టూడియోలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ మరియు సొంత వ్యాపారాల ద్వారా వీరు భారీగా ఆర్జిస్తున్నారు. మన అభిమాన హీరోల సంపాదన ఏ స్థాయిలో ఉంది? బాక్సాఫీస్ వద్దే కాకుండా ఆస్తుల విషయంలోనూ ఎవరెవరు ఏ స్థానాల్లో ఉన్నారో తెలుసుకోవాలనే ఆసక్తి ప్రతి అభిమానికి ఉంటుంది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

**అగ్రస్థానంలో సీనియర్ స్టార్స్:**

టాలీవుడ్‌లో అత్యధిక ఆస్తులు కలిగిన హీరోల జాబితాలో కింగ్ నాగార్జున అగ్రస్థానంలో నిలుస్తారు. అన్నపూర్ణ స్టూడియోస్, కన్వెన్షన్ సెంటర్లు , ఇతర వ్యాపారాల ద్వారా ఆయన ఆస్తి సుమారు రూ. 800 నుండి 900 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇక మెగాస్టార్ చిరంజీవి సుమారు రూ. 650 నుండి 700 కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారు. దశాబ్దాలుగా ఇండస్ట్రీని ఏలుతున్న ఈ సీనియర్ హీరోలు కేవలం సినిమాల ద్వారానే కాకుండా, తెలివైన పెట్టుబడులతో తమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. వారి వెనకే విక్టరీ వెంకటేష్ (రూ. 120-150 కోట్లు), నందమూరి బాలకృష్ణ (రూ. 100-120 కోట్లు) కూడా భారీ స్థిరాస్తులతో కొనసాగుతున్నారు.

**గ్లోబల్ స్టార్స్ మరియు యువ హీరోల జోరు:**

ప్రస్తుత తరం హీరోల్లో మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్ మరియు ప్రభాస్ పోటాపోటీగా ఉన్నారు. మహేష్ బాబు తన సినిమాలతో పాటు ఏఎంబీ సినిమాస్, పలు బ్రాండ్ యాడ్స్ ద్వారా రూ. 350 నుండి 400 కోట్ల ఆస్తిని కలిగి ఉన్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రూ. 350-370 కోట్లు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ రూ. 350 కోట్లు, మరియు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కూడా దాదాపు రూ. 350 కోట్ల మేర ఆస్తులు కలిగి ఉన్నట్లు సమాచారం. ఈ హీరోలు ఒక్కో సినిమాకు తీసుకునే భారీ రెమ్యూనరేషన్ వారి ఆస్తుల పెరుగుదలకు ప్రధాన కారణం అవుతోంది.

**మాస్ హీరోల ఆర్థిక సామ్రాజ్యం:**

మాస్ హీరోలుగా పేరు తెచ్చుకున్న జూనియర్ ఎన్టీఆర్ మరియు పవన్ కళ్యాణ్ కూడా ఆర్థికంగా బలంగానే ఉన్నారు. తారక్ ఆస్తి విలువ సుమారు రూ. 250 నుండి 300 కోట్ల వరకు ఉండగా, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆస్తుల విలువ రూ. 200 నుండి 250 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. వీరు కేవలం నటులుగానే కాకుండా వివిధ సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా ఉంటూనే, తమ సంపాదనను పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు. మొత్తానికి టాలీవుడ్ స్టార్స్ బాక్సాఫీస్ కలెక్షన్ల రేసులోనే కాదు, వ్యక్తిగత ఆస్తుల విషయంలో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు.

ఈ గణాంకాలను చూస్తుంటే టాలీవుడ్ హీరోలు కేవలం నటనకే పరిమితం కాకుండా, ఒక పక్కా వ్యూహంతో తమ ఆర్థిక భవిష్యత్తును నిర్మించుకుంటున్నారని అర్థమవుతోంది.



**పింక్ సాక్షి మాలిక్ సాఫ్ట్ గ్లామ్ మూమెంట్‌లో అందంగా ఉంది**



**నభా నటేష్ బ్లూ డ్రీమ్స్ మీకు నిద్రలేని రాత్రులను అందిస్తాయి**

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965